# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :444 (కాంప్లిమెంటరీ కాపీ) శనివారం 24 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## నెలకు రూ.300 కే ఇంటర్నెట్


ప్రజా గొంతుక డెస్క్



టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్-3 పథకంలో చేర్చాలని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో కలిసి కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. గ్రామాలు, మండలాలకు నెట్ వర్క్ విస్తరించే చేయడం, 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే టీ ఫైబర్ లక్ష్యం అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల ఇళ్లకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల ఇళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. నెలకు రూ.300 కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ- ఎడ్యుకేషన్ సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. టీ-ఫైబర్ అమలుకు ఎన్ఎఫ్ ఓఎన్ సహకారం అవసరం అని, అందువల్ల భారత్ నెట్ పథకాన్ని టీ-ఫైబర్ కు వర్తింపజేసి టీ ఫైబర్ కు రూ.1,779 కోట్ల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రంప్ కంటే చిన్నవాడిని:బిల్ క్లింటన్

ప్రజా గొంతుక డెస్క్



అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. షికాగోలో జరుగుతున్న డెమోక్రటిక్ పార్టీ జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా కమలా హారీస్‌ను ఆయన ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన ట్రంప్ కంటే చిన్నవాడినని పేర్కొన్నారు. 'రెండు రోజుల క్రితమే నాకు 78 ఏళ్లు వచ్చాయి. నా కుటుంబంలో నాలుగు తరాలకు పెద్దవాడిని. కానీ, ట్రంప్ కంటే చిన్నవాడిని' అని ఆయన పేర్కొన్నారు. క్లింటన్ ఈ నెల 19న 78 ఏటకి అడుగుపెట్టగా.. ట్రంప్ జూన్‌లోనే తన 78వ పుట్టినరోజు జరుపుకొన్నారు. వీరి మధ్య 2 నెలల వ్యత్యాసం మాత్రమే ఉంది. ఇక.. అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్, ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్ వాజ్‌లు బలమైన అభ్యర్థులని క్లింటన్ పేర్కొన్నారు. దేశ సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యం హారిస్‌కు ఉందన్నారు. డెమోక్రాట్‌లకు ఉద్యోగాలు ఎలా సృష్టించాలో తెలుసని, తమ పార్టీ గెలిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన మందకృష్ణ మాదిగ


ప్రజా గొంతుక డెస్క్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కలుసుకున్నారు. ఉదయం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహా తో పాటు మంత్రిని కలిసిన మందకృష్ణ.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో పాటు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం , కవ్వంపల్లి సత్యనారాయణ , కాలె యాదయ్య , మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు గారు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రం సాయంతో అభివృద్ధి చేస్తాం.

ప్రజా గొంతుక డెస్క్



పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం వానపల్లిలో శుక్రవారం సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. "రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టి.. ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి తీసుకున్నాం. నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుంది. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం. 2014- 19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణయుగం. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారు. వైకాపా సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం. గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయి. 2014-19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశాం. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తాం. పశువుల షెడ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం చేస్తాం. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత మాది. వైకాపా పాలనకు, మా పాలనకు బేరీజు వేయండి. మా హయాంలో వేసిన వీధిదీపాలను కూడా వైకాపా నేతలు దొంగిలించుకుపోయారు. వైకాపా భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. కేంద్రం సాయంతో గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తుంటా. 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నాం" అని సీఎం వివరించారు.

## 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశాం

ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందని, అయినప్పటికీ తాము హామీలు నెరవేర్చామన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తాము ఇతర ఖర్చులను తగ్గించుకొని రుణమాఫీ చేశామన్నారు. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు మాఫీ చేశామన్నారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.18 వేల కోట్లు జమ అయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లోను మరో రూ.12 వేల కోట్లు త్వరలో వేస్తామన్నారు. గాంధీ భవన్లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయడం లేదన్నారు. రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం రైతులను రెండుసార్లు మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కూడా కొందరికే రుణమాఫీ చేశారన్నారు. ప్రచారం కోసం గత ప్రభుత్వంలా వేల కోట్ల రూపాయలను వృథా చేయడం లేదన్నారు. ఉచిత విద్యుత్ కోసం 42 లక్షల దరఖాస్తులు మాత్రమే సక్రమంగా ఉన్నట్లు గుర్తించామన్నారు

## చలో ఢిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టు..



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్కు దమ్ముంటే.. చలో ఢిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారు.. గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..అని కేటీఆర్ విమర్శించారు. అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే..రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తిచేసెదెవరు. అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా. అని ప్రశ్నించారు. రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా 20 సార్లు చేపట్టిన ఢిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. "గుండుసున్నా". ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీల్లో.. రాష్ట్రాన్ని గాలికొదిలేసి.. అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యం అని కేటీఆర్ హెచ్చరించారు.

## అచ్యుతాపురం బాధితులను వైయస్ జగన్ పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్



అచ్యుతాపురం ఘటనలో చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరమని వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

"అచ్యుతాపురం ఘటన బాధాకరం. ఈ ఘటనలో ప్రభుత్వ తీరు సరికాదు. ఘటన జరిగింది రాత్రి కాదు పట్టపగలు. అయినా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. హెూం మంత్రి పర్యవేక్షణకు వెళుతున్నాను అన్న మాటే లేదు. కార్మిక శాఖ మంత్రి కూడా తన దగ్గర ప్రమాదం వివరాలు లేవన్నారు. ఎంత మంది చనిపోయారో తెలియదన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకూడదన్న తాపత్రయం కనిపించింది. కలెక్టర్ కమిషనర్ ఎప్పుడు వెళ్లారనేది చాలా బాధ కలిగించే విషయం. ఘటనా స్థలానికి అంబులెన్సులు కూడా రాని పరిస్థితి, అన్నారు. ఇలాంటి ఘటనే మా హయాంలో జరిగింది. అదీ కోవిడ్ సమయంలో. ఎల్జీ పాలీమర్స్ ఘటనలో 24 గంటల్లోపే పరిహారం ఇప్పించాం. కోటి రూపాయల పరిహారం ఇచ్చిన తొలి ప్రభుత్వం మాదే. అప్పుడు ప్రమాదం జరిగిన వెంటనే పాలక, ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. తెల్లవారుజామున ప్రమాదం జరిగిన కాసేపటికే కలెక్టర్ ఘటనా స్థలానికి వెళ్లారు. నేనే ఉదయం 11 గంటలకు ప్రమాద స్థలానికి వెళ్లాను. గంటల్లోనే రూ.30 కోట్లు పరిహారం సొమ్ము పంపించాం. గతంలో ఏ ప్రభుత్వం మా ప్రభుత్వంలా స్పందించలేదు. కానీ, ఇప్పుడు ఈ ప్రభుత్వం స్పందించిన తీరు బాధగా అనిపిస్తోంది. ఈ ఫ్యాక్టరీలో ప్రమాదంలో ఎలా జరిగిందో లోతైన దర్యాప్తు చేయాలి.

## వధూవరులను ఆశీర్వదించిన.



. మాజీ ఎమ్మెల్యే. పైళ్ల శేఖర్ రెడ్డి.
వలిగొండ ఆగస్టు 23 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు.బల్గూరి నరేష్ రెడ్డి. సహోదరి వివాహ వేడుకలకు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి. హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ .అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సివిక్స్ అధ్యాపకున్ని నియమించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెంజిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్టు అధ్యాపకుని నియమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఇచ్చిన మధ్యాహ్న భోజనం హామీని అమలు చేయాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పిడిఎస్యు భద్రాద్రి జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో హిస్టరీ, సివిక్స్ సబ్జెక్టు కలిపి ఒకరే అధ్యాపకుని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నియమిస్తు వస్తుంది. హిస్టరీ సబ్జెక్ట్ బోధించే అధ్యాపకుడే సివిక్స్ సబ్జెక్టు ని బోధించడం జరుగుతుంది. ఒక అధ్యాపకుడే రెండు సబ్జెక్టులు బోధించడం వలన అధ్యాపకులకు భారంగా, విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని తక్షణమే సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకుని నియమించాలని ఈ సమస్యపై గతంలో ఇంటర్ బోర్డు అధికారులకు, మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విన్నవించడం జరిగిందని అదేవిధంగా స్థానిక మాజీ ఎం.ఎల్.ఎ హరిప్రియ కి కూడా తెలుపగా తాత్కాలిక పరిష్కారం చూపారే తప్ప సమస్యకు పూర్తి పరిష్కారం చూపలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దీని ద్వారా ఉపాధి అవకాశం పెరిగే అవకాశం కూడా ఉందని,అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోని తక్షణమే అమలు వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు. సాయికుమార్. సంతోష్. కీర్తి. కుమార్. ప్రవళిక. తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా..




హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ చేయూత అందిస్తానని, ఆపద ఉన్నవారు సమాచారం అందిస్తే తప్పకుండా స్పందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడిదల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను శుక్రవారం రోజున అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధులు కొంతవరకు కుటుంబాలకు భరోసాగా ఉంటుందని..అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్సలు జరుగుతున్నాయని, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అదనపు బెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు హుస్సేన్ అడ్వకేట్ వంశీకృష్ణ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తొర్రూర్ డివిజన్ ఆగస్టు 22 గురువారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కంటే పాలెం రోడ్డు శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ జరిగిన మ్యారేజ్ ఫంక్షన్ లో డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్ ఇంద్రాణి కుమార్తె వినీత,సాయి కుమార్, నూతన దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొన్న జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, హైకోర్టు అడ్వకేట్ లీగల్ అడ్వైజర్ వేల్పూరు వంశీకృష్ణ, వారిని ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రెసిడెంట్ ఉమేష్, రాష్ట్ర మహిళా విభాగము వాణి, ట్రెజరర్ శ్రీరామ్నగర్, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ గార వీరస్వామి తదితరులు పాల్గొన్నారు,

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ఘనంగా స్పేస్ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శుక్రవారం రోజున జాతీయ స్పేస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకత విలువలను శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీ లను నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన సునీత విలియమ్స్ టీం ఉషశ్రీ వర్ధన్ మౌనిక ఇందు దీపిక నమ్రత అక్షయ రాజేష్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీధర్ బాబు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్

## కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి) //షేక్ షాకీర్//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం తెట్టకుంట గ్రామానికి చెందిన పానుగుండ్ల మల్లయ్య గౌడ్ -బుజ్జమ్మ యొక్క పుత్రిక చి"ల"సౌ మాధవి ప్రధానం కార్యక్రమంలోలి పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్వారితో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు లింగంపల్లి శ్రీను,పానుగుండ్ల శివ గౌడ్, మోకారాల అనిల్, గుండెబోయిన వెంకటయ్య యాదవ్,రావుల రాము యాదవ్, మన్నెం కోటి, గుండెబోయిన కోటి తదితరులు పాల్గొన్నారు

## క్యాన్లు పంపిణీ చేసిన ముద్దసాని. కిరణ్ రెడ్డి

వలిగొండ ఆగస్టు 23 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామంలో శుక్రవారం మత్స్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని.కిరణ్ రెడ్డి. గ్రామ ప్రజలకు తమ సొంత నిధులతో సుమారుగా 500 క్యాన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి సింగిల్ విండో వైస్ చైర్మన్ జడ్గి బిక్షపతి మాజీ సర్పంచ్ శంకరయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహ మాజీ ఎంపీటీసీ రమేష్ విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు



## బట్ల చందారం రహదారి రాకపోకలకు ఇబ్బంది

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోని గ్రామపంచాయతీ అయినటువంటి బట్ల చందారం గ్రామ రహదారి బురద మయంగా మారి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు ఉన్నతాధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు గ్రామస్తులకు రాకపోకలు చాలా ఇబ్బందికరంగా ఉన్నందున చినుకు పడితే చిత్తడిగా మారిపోతుందని గోతు తెలియని లోతు ఎంతుందో అర్థం కావట్లేదు కాలు పెడితే ఎటు పోతాము అని భయంగా మారిన రోడ్డు అధికారులు వెంటనే స్పందించి మా గ్రామం యొక్క రోడ్డును బాగు చేయాలని గ్రామ యువ నాయకులు నిమ్మల్ని, వెంకటేష్ కోరడం జరిగింది..

## రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### - సత్వరమే టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలి



రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామీణ వికాస బ్యాంక్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీ ల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సఫియోద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన మార్గదర్శకాలను తక్షణమే సవరించాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి వాటిని పరిగణలోకి తీసుకోవద్దనిఅన్నారు. అదేవిధంగా రుణాలు పూర్తిగా చెల్లించిన వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా 31 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ పనులు మానుకొని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికల ద్వారా కాకుండా గ్రామ వేదికల ద్వారా రైతుల యొక్క టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేయాలన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులను జమ చేసిన తర్వాత వడ్డీ డబ్బులను రికవరీ చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈనెల 27న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రాజకీయాల కతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, సిఐటియు మండల నాయకులు రచ్చ గోవర్ధన్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రైతులు పల్లెర్ల బుచ్చయ్య, వాకంటి మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, మాధ రవి, మత్స్యగిరి, పులిగిల్ల చంద్రయ్య, మద్రి సిద్దయ్య, వెంకటయ్య, సుజాత, కృష్ణమ్మ, లక్ష్మి, పద్మ, సత్తయ్య, కనకయ్య, యాకూబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27 ఆగస్టు రోజున పూర్వ విద్యార్థులకు ఆహ్వానం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్

పెద్దపులి నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10 గంటల వరకు రావాలని విజ్ఞప్తి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 23 చిక్కిరి. శ్రీకాంత్



2004 నుండి 2023 వరకు 10వ తరగతి చదువుకున్న విద్యార్థి విద్యార్థులకు ఆహ్వానం జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో 2003 నుండి 2023 వరకు విద్యార్థి విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకున్న వాళ్లందరికీ పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ఆహ్వానం తెలియజేశారు. కాగా ఈ యొక్క కార్యక్రమం 24 తారీకు ఆగస్టు రోజున జరగవలసిన కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలవల్ల 24 తారీకు నుండి మంగళవారం 27 తారీకు మార్చడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పూర్వ విద్యార్థి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ... రావాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తెలియజేశారు

## గాజుల అలంకరణలో మురిసి మెరిసిన వాసవీమాత



వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు
ఆలయ అభివృద్ధికి రూ 20లక్షలు ప్రకటించిన పబ్బతి వెంకన్న



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత గాజుల అలంకరణ ఉత్సవంలో అమ్మవారు గాజులతో మురిసి మెరిసింది. శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అన్నావజ్ఝుల కృష్ణమూర్తి లక్ష్మి గణపతికి, నగేశ్వరుడికి, వాసవిమాతకు పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తులు సమర్పించిన రంగు రంగుల గాజులతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. అనంతరం భక్తులచే ప్రత్యేక పూజలతో పాటు లలిశా పారాయణం, వాసవి పారాయణం నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ గావించారు. దేవాలయ అభివృద్ధికి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాలు పబ్బతి వెంకన్న తన. తండ్రి కీ.శే.పబ్బతి మట్టయ్య జ్ఞాపకార్థం రూ 20లక్షలు ప్రకటించారు. అలాగే నాలుగో శుక్రవారం ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులకు కావాల్సిన పూజా సామాగ్రిని కూడా ఉచింతగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శింగిరికొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగా వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఈగా రామయ్య, తల్లాడ సోమయ్య, చిలుకల శ్రీనివాస్ స్వాతి తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన ప్రణవ్..



పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్.
జమ్మికుంట ఎస్.కె. మార్ట్ నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొన్న ప్రణవ్.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సుడిగాలి పర్యటన చేశారు.నియోజకవర్గపరిధిలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.చిన్నారులు ప్రణవ్ తో సెల్ఫీ దిగడానికి ఉత్సాహం చూపెట్టారు.అనంతరం జమ్మికుంట పట్టణంలోని ఎస్.కె. మార్ట్ లో నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొన్నారు.లక్కీ డ్రా లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలి- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద అందించే సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ లు, ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సన్న బియ్యం నాణ్యత పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్ లో అందిస్తున్న సన్న బియ్యం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సన్నబియ్యం నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి లోపాలు ఉన్న బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన



పెంబర్తి కురుమ సంఘం ఉపాధ్యక్షుడు బండ భూపాల్
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకొని వారి ఆర్థిక పరిస్థితి బాగ లేనందున పెంబర్తి కురుమ సంఘం ఉపాధ్యక్షుడు బండ భూపాల్ బాధిత రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన భూపాల్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.వారి వెంట సంకటి రాజు,కంతిరి రాజు,బండ ప్రభాకర్,ఆవుల ప్రశాంత్ రెడ్డి,గుండా రాజు,సంకటి రమేష్,మేకల గిరి,సంకటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని ట్రినిటీ పాఠశాల నందు శుక్ర వారం నాడు జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా త్రినీటీ పాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్ 3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధ్రువం వైపు లాండింగ్ అయిన రోజును జాతి అంతరిక్ష దినోత్సవం గా జరుపుతారు.విద్యార్థులకు అంతరిక్ష దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ పాఠశాల చైర్మన్ కేవీపీ కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుని పై కఠిన చర్యలు తీసుకోవాలి.జె.గణేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి హై స్కూల్ నందు విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయున్ని ఉద్యోగం నుండి తొలగిస్తూ తనపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా కోశాధికారి జె.గణేష్ తెలిపారు.విద్యాలయాల్లో రేపటి తరాలుగా ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులు, మంచి - చెడు నేర్పించవలసిన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి అసభ్యకర చర్యలకు పాల్పడటం విచారకరమని జిల్లాలో ఇలాంటి దుశ్చర్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, గతంలో ఇల్లందు సింగరేణి హై స్కూల్ లో ఇలాంటి సంఘటన జరగగా ఉపాధ్యాయుని ఇల్లందు నుండి బదిలీ చేసి సింగరేణి అధికారులు చేతులు దులుపుకున్నారని, గత నెల రోజుల క్రితం ఇల్లందు ఆశ్రమ పాఠశాలలో ఇలాంటి సంఘటన జరిగిందని తిరిగి నేడు కొత్తగూడెం సింగరేణి హై స్కూల్లో జరగటం ఎంతో బాధాకరమని ఆడపిల్లలకు, మహిళలకు రక్షణ కరువవుతుందని సమాజంలో ప్రతి చోటను, ప్రతి వ్యక్తిని అనుమానించే విధంగా పరిస్థితి ఏర్పడుతుందని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన పడిన కీచక ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సింగరేణి అధికారులు ఉపాధ్యాయున్ని ఉద్యోగం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ ఆగస్టు 23 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన అనపర్తి కవిత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున మృతి చెందడం జరిగింది. పేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం, వాకిటి సంజీవ రెడ్డి,పాశం స్వామి, జక్కిడి చంద్రారెడ్డి, పర్వతం రాజు, కొమ్మిడి వెంకట్ రెడ్డి, మంద రాజు, బండారు మైసయ్య, పల్లెర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

## చైతన్య యాత్రను. విజయవంతం చేయండి

వలిగొండ ఆగస్టు 23 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తారీఖున భువనగిరిలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం బైకు ర్యాలీ ఉంటుందని. వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్. అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ప్రతి ఉద్యమకారుడు చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు

## అమరజీవి కుర్లపల్లి రాములు 18వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అమరజీవి కామ్రేడ్ కుర్లపల్లి రాములు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం అని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు అన్నారు. అమరజీవి కుర్లపల్లి రాములు 18వ వర్ధంతి నేలపట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు మాట్లాడుతూ కుర్లపల్లి రాములు చనిపోయి 18 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారని అన్నారు నేలపట్ల గ్రామంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కూలి పోరాటాలు నిర్మించడంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు నిరంతరంపేద ప్రజల సమస్యలపై పరిష్కరించడంలో కుర్లపల్లి రాములు పాత్ర ఉందని అన్నారు తదనంతరం పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తుల శంకర్, నాయకులు బుట్టి కృష్ణ, దబ్బటి బక్కయ్య, సంజీవ, పబ్బతి వెంకటేశం, తడక చంద్రశేఖర్, కుర్లపల్లి సైదులు, కుర్లపల్లి గంగాధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారుఅమరజీవి కామ్రేడ్ కుర్లపల్లి రాములు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం అని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు అన్నారు. అమరజీవి కుర్లపల్లి దేరాములు 18వ వర్ధంతి నేలపట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు మాట్లాడుతూ కుర్లపల్లి రాములు చనిపోయి 18 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారని అన్నారు నేలపట్ల గ్రామంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కూలి పోరాటాలు నిర్మించడంలో ప్రధాన భూమిక పోషించారని అన్నారు నిరంతరంపేద ప్రజల సమస్యలపై పరిష్కరించడంలో కుర్లపల్లి రాములు గారి పాత్ర ఉందని అన్నారు తదనంతరం పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు పుష్పగుచ్చాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తుల శంకర్, నాయకులు బుట్టి కృష్ణ, దబ్బటి బక్కయ్య, సంజీవ, పబ్బతి వెంకటేశం, తడక చంద్రశేఖర్, కుర్లపల్లి సైదులు, కుర్లపల్లి గంగాధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తాబాద్



సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు నియమిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రం ను అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ బీసీ భవన్ లో ఉత్తర్వుల కాపీని అందజేశారు. ఈ రోజు నుండి నియామకం అమలులో వస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. మండల పట్టణ కమిటీలతోపాటు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు . నా నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ,రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ తంగెలపల్లి రాజ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అదేవిధంగా చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ గార్డెన్ లో నారాయణపూర్ మండలం జనగామ గ్రామ వాస్తవ్యులు అన్నమోని వెంకటమ్మ కీర్తిశేషులు లింగస్వామిల కుమార్తె వివాహ కార్యక్రమంలో, మునుగోడు లోని శ్రీ రేణుక ఎల్లమ్మ గార్డెన్లో చీకటి మామిడి గ్రామానికి చెందిన కొంపెల్లి యాదయ్య నర్సమ్మల కుమార్తె వివాహ కార్యక్రమంలో, చండూరు పట్టణంలోని భరత్ చంద్ర గార్డెన్ లో గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు కురుపాటి యాదయ్య కుమారుడు కురుపాటి నరేష్ వివా కార్యక్రమంలో, మర్రిగూడెంలోని భరత్ గార్డెన్ లో ఎర్రగండ్లపల్లి గ్రామ వాస్తవ్యులు బచ్చనగోని లక్ష్మయ్య రాములమ్మల కుమార్తె వివాహ కార్యక్రమంలో , మర్రిగూడెంలోని గుమ్మకొండ కొండల్ రెడ్డి గార్డెన్ లో భీమనపల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగాల్ రేడ్డి కుమార్తె వివా కార్యక్రమంలో, తూప్రాన్ పేట్ లోని కెఆర్సి ఫంక్షన్ హాల్ లో నారాయణపురం మండలం యువజన కాంగ్రెస్ నాయకుడు లోడే రఘు బామ్మర్ది వివాహ కార్యక్రమంలో, పెద్ద అంబర్పేటలోని తార కన్వెన్షన్ హాల్లో మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామ వాస్తవ్యులు పాలకూరి అంజయ్య గౌడ్ విజయల కుమారుడి మరియు వివిధ వివాహ మహోత్సవ కార్యక్రమాలాకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## నిందితుని 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు. అభినందించిన ఏసిపి.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీ పి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ హోంగార్డ్ విజయ్ హత్య, డాక్టర్ మహేందర్ పై దాడి జరిగిన విషయాలపై సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ, గతంలో రౌడీషీట్ కలిగి ఉండి గోదావరిఖని నగరానికి చెందిన పులిపాక శ్రీకాంత్, మాటూరి విజయ్ మాట్లాడుకునే క్రమంలో మాట మాట పెరిగి, ఒకరినొకరు తోసుకోవడంతో విజయ్ డ్రైనేజీలో పడి తలకు గాయమైందని, మళ్లీ శ్రీకాంత్ తన వద్ద గల చాకుతో విజయ్ ని పొడవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న విజయ్ ని హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మరణించాడని అన్నారు.నిందితుడు శ్రీకాంత్ ను అరెస్ట్ చేశామని, కేసు నమోదు చేసి, విచారణ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు. పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన డాక్టర్ మహేందర్ పై ఇటీవల జరిగిన దాడిలో భాగంగా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామని, మరో ఇద్దరు ముఖ్యమైన నిందితులు శ్రీరాముల విజయ, ఆమెకు పరిచయస్తుడైన కృష్ణను నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రాత్రి సమయంలో అరెస్ట్ చేశామని, ఇద్దరు నిందితులని మెజిస్ట్రేట్ ముందు హాజరపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రావణ్ కుమార్, ఓంకార్ యాదవ్, అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదు

కాంగ్రెస్ పార్టీ నేత,అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాత్రావత్ రవీందర్ నాయక్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని కాంగ్రెస్ పార్టీ నేత, అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాత్రావత్ రవీందర్ నాయక్ తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని అయన దుయ్యబట్టారు. “ మాది ప్రజా ప్రభుత్వం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి. మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు. చేసిన మంచి పనిని కూడా మేం ప్రచారం చేసుకోలేదు. గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ నేత,అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాత్రావత్ రవీందర్ నాయక్ అన్నారు.ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్లు మా ప్రభుత్వం గుర్తించింది అన్నారు. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నాం. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్ధిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. దరఖాస్తుల్లో తప్పులు సవరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదు. రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని రైతులకు సూచించాం. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత,అప్పాయిపల్లి మాజీ సర్పంచ్ కాత్రావత్ రవీందర్ నాయక్ అన్నారు.

## మాకు న్యాయం చేయండి

పెద్దంపల్లి గ్రామ రైతులు పాసుబుక్కుల కోసం ఏండ్లుగా అన్నదాతల ఎదురు చూపులు 33 ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటున్నమని వెల్లడి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్






తాము 33 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు ఆన్ లైన్ పాస్ బుక్ ల కోసం జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామ రైతులు ఎదురుచూస్తున్నారు. గ్రామ శివారులోని 118 ఎకరాల భూమిని అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు 20 గుంటల చొప్పున పంపిణీ చేశారు. డిసెంబర్ 9, 1991 న లబ్ధిదారులకు లావోని పట్టాలను ప్రభుత్వ అధికారులు అందజేశారు. నాటి నుంచి నేటి వరకు అంటే 33 ఏండ్లుగా రైతులు మోకాపై ఉండి సాగు చేసుకుంటున్నారు. ఈ భూములలో పంటల సాగు కు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట నుంచి ఎరువులను అందజేశారు. అప్పట్లో రుణాలు సైతం అన్నదాతకు ఇచ్చారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఐదేళ్ల ముందు నుంచి మాత్రం రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. ధరణికి సంబంధించిన నూతన పాస్ బుక్కులు తమకు ఇవ్వాలని రైతులు గత ప్రభుత్వ హయాంలో కోరారు. ఈ విషయమై అప్పటి బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరికీ వినతి పత్రాలు సమర్పించారు. అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు జరిగిన నేపథ్యంలో ప్రస్తుత సర్కారు రైతులకు న్యాయం చేయాలని, తమకు పాస్ బుక్కులు అందజేయడంతో పాటు రుణాలకు అనుమతి ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో ఈ విషయమై ఎన్నో మార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపినప్పటికీ కనీసం గా పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని, న్యాయం చేసే దిశగా పనులు జరుగుతాయని ఆశిస్తున్నట్టు రైతులు వెల్లడించారు.

## సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వధువు కు పుస్తె, మట్టెలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భావితరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ సేవలందిస్తుందని ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని విద్యానగర్ లో గల సదాచార్ ట్రస్ట్ సేవా మందిర్ లో ఆర్థికంగా వెనుకబడిన బీరోలు గ్రామానికి చెందిన అక్కినపల్లి అచ్చయ్య, ఆదిలక్ష్మి పుత్రిక భవాని వివాహం నిమిత్తం సదాచార్ ట్రస్ట్ సభ్యులు బొమ్మిడి మహేష్, అనిత దంపతుల సహకారం తో మంగళసూత్రం, మట్టెలు అందచేశారు, నూతన వస్త్రములను వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి గారు అందచేశారు.ఈ సందర్బంగా ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడారు. శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ వారి ఆశీర్వచనంతో ట్రస్ట్ అధ్యక్షులు సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 90 మంది నిరుపేద వధువులకు దాతల సహకారం తో పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములను అందించామని, అందులో ఒక్క సూర్యాపేట జిల్లా లోనే 60 మంది వధువులకు పుస్తెలు,మట్టెలు, నూతన వస్త్రములను అందచేసినట్లు తెలిపారు, హిందూ మతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకునే వధువు పెళ్లి పత్రిక, వధువు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు తో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో దాతలు బొమ్మిడి మహేష్, అనిత దంపతులు,సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, పద్మావతి,పసుపర్తి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు



## ఏ ఎస్ ఐ లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి.

వీడ్కోలు సమావేశంలో ఇన్స్పెక్టర్ వరగంటి రవి.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి సేవలు మరువ లేనివని ఇన్స్పెక్టర్ వరగంటి రవి అన్నారు. ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న లక్ష్మారెడ్డి ముందస్తు గా సెలవు పై వెళ్తుండడంతో ఆయనకు శుక్రవారం పోలీస్ స్టేషన్లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ఏఎస్ఐ లక్ష్మారెడ్డి బాధ్యతగా తన విధులు నిర్వహిస్తూ అటు అధికారుల నుండి ఇటు ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకున్నారని మచ్చలేని అధికారిగా గుర్తింపు తెచ్చుకొని పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఇన్స్పెక్టర్ అన్నారు. లక్ష్మారెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా గడపాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుళ్లు సదయ్య, మోహన్,ప్రవళిక, యాకూబ్ హెూమ్ గార్డ్స్ అశోక్, రమేష్, పద్మ, తదితరులు ఉన్నారు.



## గుమ్మడిదల్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఉమ్మడి జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 23

సంగారెడ్డి జిల్లా ఉమ్మడి జిన్నారం మండలంలో గల గుమ్మడిదల్లో ఈరోజు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ మాట్లాడుతూ నిన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకోవడం కోసం రైతు వ్యతిరేకత ప్రోగ్రాం పెట్టి కాంగ్రెస్ పార్టీని దూషించడానికి ప్రయత్నం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 తారీకు నాటికి 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేస్తామని ప్రకటించడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ సంపూర్ణంగా మాఫీ చేయడం జరిగింది ఇంకా కొందరిది కొన్ని సాంకేతిక కారణాల వల్ల కాని పక్షంలో మండల రైతు వేదికలో ఏవో కలిసి పత్రాలు సమర్పించాలని రైతులను కోరుతున్నాము కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వానికి రైతులకు సమన్వయంగా ఉంటామని రైతులకు భరోసా కల్పించడం మా బాధ్యత అన్నారు

# ఆటో యూనియన్ల జేఏసీ సమావేశం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా సమావేశం గోదావరిఖనిలో గాంధీనగర్ లోని టూవీలర్ మెకానిక్ కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు అంబాల శంకర్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్, జిల్లా ఇన్చార్జి కాసిపేట రాజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ రేణిగుంట్ల సురేష్ లు హాజరై మాట్లాడుతూ, ఈ నెల 25న హనుమకొండలో జరుగు రాష్ట్ర స్థాయి ఆటో యూనియన్ల జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జిల్లా నుండి అధిక సంఖ్యలో ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, డ్రైవర్లు హాజరై విజయవంతం చేయాలని, భవిష్యత్తు పోరాటాల కోసం రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాలను పెద్దపెల్లి జిల్లాలో అమలు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు చేస్తున్న పోరాటానికి సంగిభావంగా ఎండి ముజీద్ ఖాన్ 2 వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దతుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి మహేందర్, ఎస్ సురేష్, రాజకుమార్, రాజు, క్రాంతి ఇంకా అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు...



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం గండపల్లి గ్రామం నుండి జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బల్మూరి రాజేశ్వరరావు, గాదె వీర గోపాల్ తో పాటు 25 మంది నీ నియోజక వర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడంఎజరిగింది. వారితో పాటు ఈ కార్యక్రమంలో వావిలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం, మాదారపు లింగారావు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోత్కపల్లి లో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండలం లోని పొత్కపల్లి జడ్పీహెచ్ఎస్ లో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి కనగర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రమేష్ మాట్లాడుతూ,, క్రీడలో ఆడడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా అభివృద్ధి చెందవచ్చు అని చిన్నచిన్న వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చని క్రీడల యొక్క విశిష్టతను గురించి చెప్పడం జరిగింది. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సార్ మాట్లాడుతూ, నేటి విద్యార్థి క్రీడాకారులే రేపటి భారత క్రీడాకారులుగా తయారవుతారని క్రీడా నైపుణ్యాలను టెక్నిక్స్ ను నేర్చుకొని మంచి అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని మన మండలంలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులు అందరూ మన మండలం యొక్క పేరు ప్రఖ్యాతలను జోనల్ లెవెల్ లో కనబరచాలని మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యొక్క ఫిజికల్ డైరెక్టర్స్ హరికృష్ణ.సదానందం రాజేందర్ రెడ్డి. విష్ణు కుమారస్వామి.స్వరూప వివిధ యుపిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అశోక్. ఐలయ్య మరియు వివిధ పాఠశాలల ఇన్చార్జి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార దాహం తప్ప.. మహేశ్వరం మీద సబితాకు ప్రేమ లేదు

రైతు రుణాలు ఎవరికి మాఫీ కాలేదో చెప్పాలి.
మహేశ్వరం నుంచి గెలిచి – చేవేళ్ల రైతుల కోసం పోరాటమా?
వచ్చే ఎన్నికల్లో సబితా స్థానచలనం తప్పదా?
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 23 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం రైతు రుణాలను మాఫీ చేయాలని ధర్నా చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు ఎవరి అసెంబ్లీ నియోజకవర్గంలో కూర్చొంటే మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి మాత్రం చేవేళ్ల నియోజకవర్గంలో కూర్చున్నారు.దీంతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హవాకు నియోజకవర్గం మారనుందన్న అనుమానాలు లేవనెత్తుతున్నారు ఇక్కడి ప్రజలు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను పట్టించుకోకుండా పక్క నియోజకవర్గం రైతుల కోసం సబితా ధర్నాలో పాల్గొనడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ ను భవిష్యత్తులో తట్టుకోవటం కష్టం – సీఎం రేవంత్ రెడ్డి సైతం ముచ్చర్ల సభలో ఫోర్త్ సిటీ ఇన్ఛార్జిగా కేఎల్ఆర్ ను ప్రకటించడంతో మాజీమంత్రి సబితమ్మ జీర్ణించుకోలేక పోతుందని చెబుతున్నారు.అందుకే అధికారం లేక – కేఎల్ఆర్ ను తట్టుకోలేక వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం వదిలి మరోచోటకు వలస పోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## రాజీవ్ గాంధీకి, తెలంగాణకు సంబంధమేంటి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– కాంగ్రెస్.. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెరపైకి తీసుకొచ్చిందని, అసలు తెలంగాణకు, రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఉన్న సంబంధమేంటని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ ప్రశ్నించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును కాంగ్రెస్ కార్యకర్తలే ఒప్పుకోరని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ మోసుకొచ్చిన విదేశీ భావజాలం దేశానికి పట్టిన దరిద్రమని సోలంకి మండిపడ్డారు. రేవంత్ పై రాజీవ్ గాంధీ కుటుంబం ఒత్తిడి ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ ఒత్తిడితోనే వారానికి రెండు, మూడు సార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారని పేర్కొన్నారు. ఒక్క కుటుంబానికి భజన, ఊడిగం చేసేలా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని ఆయన ఫైరయ్యారు. రేవంత్ పాలనపై దృష్టి సారించాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. రుణమాఫీ అవ్వకపోవడంతో రైతాంగం నట్టేట మునిగిందన్నారు. ఆగస్టు 15 దాటి పది రోజులు పూర్తి కావస్తున్నా రైతులందరికీ రుణమాఫీ అవ్వలేదన్నారు. రుణమాఫీపై ఒక్కో మంత్రి ఒక్కోలా మాట్లాడుతున్నారని సోలంకి ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్తగా ఏర్పడే యూనివర్సిటీలను స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం ఉన్న విశ్వవిద్యాలయాల్లో టాయిలెట్స్‌కు డోర్లు కూడా లేవని, వాటిలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కొత్తగా తీసుకొస్తామని చెప్పిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో చెప్పాలని సోలంకి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



# జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్







చౌటుప్పల్ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు శుక్రవారం రోజున జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించబడినవి. చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గర గత సంవత్సరం ఆగస్టు 23, 2023 న చంద్రయాన్ –3 విక్రమ్ ల్యాండర్ ను దింపిన ఘనత భారతదేశానికి దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రాకెట్ల నమూనాలను మరియు విక్రం ల్యాండర్ నమూనాలను తయారుచేసి వాటి పనితీరును చక్కగా ప్రదర్శించి అందరికీ వివరించారు . ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని మరియు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కలుగుతుందని, భారత కీర్తి ప్రతిష్టలు తెలియవస్తాయని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు వారికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ప్రశంసించారు.

## శివన్నగూడ రిజర్వాయర్ క్యాంప్ ఆఫీసులో టిబి, లెప్రసి మరియు జనరల్ హెల్త్ క్యాంప్



ప్రజా గొంతుక/మర్రిగూడ: మండల టీ బి,లెప్రసీ,నోడల్ అధికారి జే ప్రేమ్ కుమార్,ఎస్ టి ఎస్ సైదులు ఆధ్వర్యంలో టీబీ, లెప్రసీ మరియు జనరల్ హెల్త్ క్యాంపును శివన్నగూడ రిజర్వాయర్ క్యాంప్ ఆఫీసు పరిధిలో నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపులో స్థానిక ఎం ఎల్ హేచ్ పి డాక్టర్ శ్రీనివాస్ మరియు ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది రిజర్వాయర్ నిర్మాణ క్యాంప్ ఆఫీసు పరిధిలో పనిచేయుచున్న సిబ్బంది మరియు ఆఫీసు స్టాఫ్ అందరికీ, బిపి, డయాబెటిక్,టీబి,లెప్రసీ ,మలేరియ,టైఫాయిడ్, డయేరియా, ఫైలేరియా,ఎనీమియా మొదలగు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి తగిన మందులు ఇవ్వడం అయినది. రక్త పరీక్ష, మూత్ర పరీక్ష ,ఛాతి పరీక్షల ,కొరకు మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడమైనది, అనుమానిత టీ బి, లక్షణాలు ఉన్నవారి నుండి తెమడ శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రిలోని లేబరేటరీకి పంపడమైనది.టీ బి, లెప్రసీ మరియు సీజనల్ వ్యాధుల గురించి తెలియజేసి పాటించవలసిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించడమైనది, ఫస్ట్ ఎయిడ్ నిమిత్తమై అవసరమైన మందులను వారికి అందజేయడం అయినది. ఈ క్యాంపులో రిజర్వాయర్ స్టాఫ్ వెంకటేశ్వర్ రెడ్డి, కాసిము, రాజేష్, మొదలగు సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ జోషి కమల సూపర్వైజర్ ,ఏఎన్ఎమ్స్, స్వరూప,లక్ష్మి ,గౌతమి,ఆశలు, సుజాత, మేరీ, దుర్గమ్మ పాల్గొన్నారు.

# రామన్నపల్లి గ్రామములో ప్రభుత్వ వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలం లోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామన్నపల్లి గ్రామములో డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 56 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది అని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపినారు. అరుగురు జ్వర పీడీతులను గుర్తించి, అక్కడే వారికీ మలేరియా కిట్స్ ద్వారా మలేరియా పరీక్షలు చేయడం జరిగినది. మిగతా పరీక్షలకొరకు ల్యాబ్ కి పంపించడం జరిగినది. బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి మందులు ఇచ్చినారు. సీజనల్ వ్యాధులు పై, వ్యక్తి గత పరిశుభ్రత పై మరియు పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగహన కల్పించిన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, నీటీ నిల్వలలో ఉన్న లార్వా లను గుర్తించి, వాటిని పారబోసినారు. ఈ కార్యక్రమములలో డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ఏఎన్ఎంఎస్ కవిత, రమా ఆశాలు వనిత, గీత, మణెమ్మ, రమ మొదలగు వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపాధి నైపుణ్య శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ %ఇఇఇ.ౌుఎబ౯బుఎఎఅతీఎశ్రీవ.ఎస్తస్త.స్త్రశీజ.ఱఅ% లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. హైదరాబాద్ లోని కుషాయిగూడలో "ఎల్జీ హెరీప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తరువాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4000 చొప్పన భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5.00 లక్షల లోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# అన్నదాతలు అధైర్య పడొద్దు



కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల ప్రెసిడెంట్ మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అన్నదాతలు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎన్ని అవాంతరాలు ఎదురైనా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల ప్రెసిడెంట్ మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ జరిపిన ఘనత దేశ చరిత్రలో కాంగ్రెస్కే దక్కుతుందని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ప్రకటించిన విధంగా నెరవేరుస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చెయ్యలేనిది కాంగ్రెస్ పార్టీ ఏడు నెలల్లో చేసి చూపిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపే రుణమాఫీ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రైతులతో రాజకీయం చేయాలని చూస్తుందని ఆరోపించారు. రైతులెవ్వరూ అధైర్య పడొద్దని, రుణమాఫీ జరగని అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రభుత్వం వేలకోట్లు వడ్డీలు కడుతుందని, ఉద్యోగస్తులకు ఫస్ట్ తారీఖున జీతాలు అందజేస్తుంది అన్నారు. నిరుద్యోగులకు జాబ్? క్యాలెండర్ విడుదల చేసి ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మొన్న జరిగిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు ప్రజల నుండి గాని అటు రైతు సంఘాల నుండి గాని రైతుల నుండి గాని ఎటువంటి స్పందన రాకపోవడం వారికి చెంపపెట్టు లాంటిదని తెలియజేశారు. ఈ ధర్నాలో రైతు రుణమాఫీ అయిన వాళ్లు కూడా పాల్గొనడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఖదీర్, ఉపాధ్యక్షులు మాషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, సీనియర్ నాయకులు రఘురెడ్డి, రామస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి, ప్రశాంత్, బాలరాజు, కుర్మయ, కొట్టే తిరుపతి, రాజేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:









ఎన్టిపిసి లోని తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి 2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ పకడ్బందీగా విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో ఎన్టిపిసి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి 2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన 600 ఎకరాల భూసేకరణ కోసం నోటిఫికేషన్ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి ద్వారా టోపోగ్రాఫికల్, జియో టెక్నికల్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సేకరించిన 9543 ఎకరాల భూమి మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య , సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలి:: జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 23:జిల్లా కేంద్రం లో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలసి సందర్శించారు. ముందుగా మెడికల్ కళాశాల లో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్ట్ ల వారిగా పనులు చేయించి, 10 రోజుల్లో మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు వేగం పెంచి నిర్ణీత కాలంలో నాణ్యత ప్రమాణాలులోపించకుండా డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్ష కాలం ముగుస్తు న్నందున వర్కర్లను పెంచి బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్, స్టెప్స్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మూడు సార్లు వాటర్ ప్యూరింగ్ చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ ఈ ప్రసాద్, డిఈ రాజశేఖర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 23: జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలని, ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్ తొ కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో , ఆర్టీసీ తదితర శాఖలు సమన్వ యంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 163 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. నెల రోజుల్లో మళ్లీ ఒకసారి సమావేశం నిర్వహించి ప్రమాదాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో రహదారుల వారిగా సమీక్ష చేస్తామన్నారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. ఎస్పి శభరిష్ మాట్లాడుతూ, వేగాన్ని తగ్గించే నివారణ చర్యలు ఏమైనా ఉంటే వాటిని అభివృద్ధి చేయాలని, వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు, దంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుంట చూడాలని కోరారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏ ఎస్పి శివం ఉపాద్యాయ, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, డిఎస్పీ రవీందర్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల, పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై సమీక్షించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అభివృద్ధి పనులను వేగవంతంగా గ్రౌండ్ చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రామగుండం కార్పొరేషన్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న రోడ్లు డ్రైన్లు లైటింగ్ మొదలగు అభివృద్ధి పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో గ్రౌండ్ చేసి వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వైరల్ జ్వరాల పై నివేదిక అందించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి బ్లాక్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు దాదాపు 800 మంది ఔట్ పేషెంట్ నమోదవుతున్నాయని, అధికంగా వైరల్ జ్వరాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయని వైద్యాధికారులు తెలుపగా, ఏ ప్రాంతం నుంచి ఎక్కువగా వైరల్ జ్వరాల ఓపి కేసులు వస్తున్నాయో నివేదికను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో జనరల్ వార్డ్, ఐసియూ, ఆపరేషన్ థియేటర్ లను కలెక్టర్ పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం 72 మందికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తున్నామని అధికారులు తెలుపగా ఆసుపత్రిలో అవసరమైతే పడకల సంఖ్య పెంచే విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వైద్యుల సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఉచితంగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న ఆయుష్ కేంద్రం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం ని బీఆర్ ఎస్ విమర్శించడం సిగ్గుచేటు

కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు పాలేరు కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేస్తుంటే అది చూసి తట్టుకోలేక బీఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.గతంలో బీఆర్ ఎస్ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ వల్ల రైతులు ఆనందం గా ఉన్నారని ఆయన అన్నారు.పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం వాళ్ళ ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప సామాన్య ప్రజలకు చేసింది లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని అధికారం లేకపోవడంతో ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా బీఆర్ ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇక ముందైన పద్ధతి మార్చుకోవాలని నాగరాజు హితవు పలికారు.రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఉస్మానియా మస్జీద్ నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్ నవాబ్ జానీ, ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీ పాషా నియామకం



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఉస్మానియా మస్జీద్ నూతన కమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం సమావేశం నిర్వహించిన మైనారిటీ పెద్దలు.ఉస్మానియా మస్జీద్ మాజీ సదర్లు షేక్ బిక్కన్ సాహెబ్, షేక్ మన్సూర్ అలీ ,జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ షేక్ సైదా, షేక్ రజాక్ బాబా, షేక్ జాన్ సైదా భాయ్, లైటింగ్ జాని, మిల్ రహీం తదితరులతో ఏర్పాటు చేసిన సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటుకు పేర్లను సేకరించి అందరి ఆమోదం మేరకు ఉస్మానియా మస్జీద్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ నవాబ్ జాని, ఉపాధ్యక్షులుగా షేక్ అలీ,సెక్రటరీగా షేక్ జానీ పాషా, జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ రజాఆలి బాబా, కోశాధికారిగా ఇమ్రాన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ షేక్ గౌస్ బాబా, షేక్ జహంగీర్, షేక్ నాగుల్ మీరా, మహమ్మద్ జానీ షేక్ మసీద్ లను ఎన్నుకోగా వారికి ముస్లిం యువత శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొర్రె శరమంద కుటుంబానికి ఆర్థిక సహాయంగా శ్రీ పోతుల రాములు యాదవ్ 5000 రూపాయలు అందజేయడం జరిగింది వీరి తరపున కోక్కలకొండ బాబు, బుడిగ రామచంద్రం, కనరాజు ,బిక్షపతి ,నీల పాపయ్య, నరసింగ బాలయ్య ,నరసింగ ఎల్లేష్, దత్తరపు లాజరు, శ్రీపతి యాదగిరి, గొర్రె చంద్రం, గొర్రె దేవదాసు, పాల్గొన్నారు



# ప్రతి విద్యార్థి పాఠశాల దశలోనే లక్ష్యంతో చదవాలి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



కస్తూరి భా గాంధీ పాఠశాల మోతే నందు సూర్యాపేట బాల రక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగ%శీ% నుండి ప్రొటక్షన్ అధికారి షేక్. మీరా మాట్లాడుతూ ఈరోజు సమాజంలో ప్రతి ఒక్కరి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని ప్రతిఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని , ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని చెప్పినారు. తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని ,భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలు ఇష్టం తో కష్టపడి చదువుతూ మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుంది అని చెప్పటం జరిగింది . పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాజం లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కె జి. బి. వి ఎస్ ఓ ధన లక్ష్మి మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకునే నిర్ణయాలే వారి జీవితానికి పునాదుల్లా ఉంటాయని తెలిపినారు . మంచి స్నేహాలు మాత్రమే చేయాలని చేడు స్నేహాలకు దూరంగా ఉండాలని మరియు పెద్దల మీద గౌరవం ఉండాలని ప్రతి ఒక్కరికి విధేయులుగా ఉండాలని కోరారు. బాల రక్ష భవన్ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా గ్రామస్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కాబట్టి బాగా చదువులో రాణించి తల్లిదండ్రులకు,గురువులకు పేరు తీసుకు రావాలని కోరారు.విద్యార్థినులకు సేఫ్ టచ్ - అన్ సేఫ్ టచ్ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ %శ్రీ% 1098 గురించి వివరించడ%శీ% జరిగింది.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ ధనలక్ష్మి ఉపాధ్యాయురాలు సంధ్య దేవి, ఎల్లమ్మ, శ్రీదేవి, కోటేశ్వరి మల్లీశ్వరి మరియు బాల రక్ష భవన్ అధికారులు షేక్.మీరా, వివి.శ్రీలక్ష్మి మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# ఆడబిడ్డ పెండ్లికి కానుక అందజేత

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం ::జిల్లా సందీప్



ప్రజా గొంతుక
బచ్చన్నపేట మండలం

పలు సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న జిల్లా సందీప్ మరోసారి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబమైన ఎర్రకోకుల కనకవ్వ చంద్రయ్య కూతురు సాహిత్య (భార్గవి) వివాహానికి బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్ కానుకగా ఐదు వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం గా అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా సందీప్ మాట్లాడుతూ బచ్చన్నపేట కేంద్రంలో నిరుపేద కుటుంబాలకు నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల ఎల్లయ్య ,ఎద్దు హరీష్, హరికృష్ణ , జంగిటి సిద్ధులు, ఏనుగుల రాజేష్, అఖిల్ మాల, నీల నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బ్లాక్ డే నిర్వహించిన సీపీఎస్ ఉద్యోగులు

## ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న ఆగస్టు 23ను టీఎస్సీపీఎస్ఇయు ఉద్యోగులు బ్లాక్ డేగా నిర్వహించి శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీ.పి.ఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 23, 2024న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని కోనసాగిస్తూ తీసుకువచ్చిన జీఓ 28ని పూర్తిగా వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా 4వేల మంది ఉద్యోగులు నిరసన చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గుయ్యాని ప్రసాద్, గునగంటి నర్సింహ్మా, మామిడి సురేందర్, మేడి శ్రీను, విజయ్, బాలునాయక్, శ్వేత, రాధిక, విమల, స్వప్న, వరుణ్, అరవింద్ పెద్ద ఎత్తున సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతనవధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్నాయకులు

ప్రజా గొంతుక
బచ్చన్నపేట
మండలం



జనగామ జిల్లా కేంద్రంలో వస్వి క్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి దంపతులను బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి ,మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన విద్యుత్తును అందించేందుకు విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలు,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యుత్ అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ఐదు మండలాల్లో 7 సెక్షన్లు మాత్రమే ఉన్నాయని,మండలానికి రెండు సెక్షన్ల చొప్పున పది సెక్షన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 220 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రజలు,రైతులకు నిరంతర విద్యుత్ సదుపాయం కొరకు మరో మూడు కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.సామర్థ్యం గల సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు అందించాలని వాటి మంజూరీ కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.నియోజకవర్గంలో 1,23,175 సర్వీసులు ఐదు మండలాల్లో ఉన్నాయన్నారు.అందులో 40 వేల కనెక్షన్లు వ్యవసాయానికి సంబంధించినవని తెలియజేశారు.ప్రతి సంవత్సరం సుమారు 1000 మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.డిఇ,ఎఇ లు వారి సబ్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని తెలియజేసారు.ఎస్సీ ఎస్టీ కాలనీలలో మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.ఇళ్లపై వెళు తున్న హై టెన్షన్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అందుకు అవసరమయ్యే నిధుల కొరకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.వనపర్తి లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి పెట్టాలన్నారు.విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన మీటర్లు మంజూరు చేయాలన్నారు.రఘునాథపల్లి మండల పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు అత్యధికంగా ఉన్నాయని, 220 కెవి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు,సిబ్బంది విధులు నిర్వర్తించాలని,అలా కాని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు.వ్యవసాయ భూముల దగ్గర వేలాడుతున్న వైర్ల కారణంగా కూడా విద్యుదాఘాతంతో ప్రజలు, సిబ్బంది మృత్యువాత పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వివరించారు. నియోజకవర్గంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు.ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి,తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులకు ఆదేశాలిచ్చారు.విద్యుత్ వొల్టేజ్, విద్యుత్ లైన్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి
బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో జనగామ కమిటీ ఆధ్వర్యంలో ఆగష్టు 26 వ తేదీ న ప్రారంభమై మూడు ప్రాంతాల్లో జరుగు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు , తదుపరి సెప్టెంబర్ 03 వ తేదీన మంగళవారం రోజున ఊరు ఎరిగింపు కార్యక్రమం తో ముగుస్తుంది అని జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్ తెలుపుతూ పురవిధుల నుండి శ్రీకృష్ణ పల్లకి సేవలో అంగరంగ వైభావంగా జరుగు ఈ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్, తొర్రూర్ కమిటీ సభ్యులు అశోక్ పాల్గొన్నారు.

# నలభై ఎనిమిది గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు

## నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

## పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ



**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ కుమార్ హత్య కేసులో రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ ను నలభై ఎనిమిది గంటల్లో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి గజ్జి కృష్ణ వివరాలను వెల్లడించారు. కొలనూరు గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు మాటూరి విజయకుమార్ కు గోదావరిఖనికి చెందిన రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ కు గొడవ జరిగి ఒకరినొకరు నెట్టు కోవడంతో మాజీ హెూంగార్డ్ మాటూరు విజయకుమార్ సైడ్ డ్రైనేజ్ లో పడగా వెంటనే రౌడీషీటర్ పులిపాక శ్రీకాంత్ తన వద్దనున్న కత్తితో విజయ్ కుమార్ కడుపులో పొడవడంతో విజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. రౌడీ షీటర్ పులిపాక శ్రీకాంత్ కు గతంలో నేర చరిత్ర ఉందని ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. హత్య జరిగిన నలభై ఎనిమిదిగంటల్లో నిందితుడు పులిపాక శ్రీకాంత్ కొరకు గాలింపు చర్యలు చేపట్టగా గోదావరిఖనిలో నిందితున్ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసిపి గజ్జి కృష్ణ స్పష్టం చేశారు. కాగా హత్య జరిగి చేదించి నిందితుడిని పట్టుకున్న సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు అశోక్ రెడ్డి శ్రావణ్ కుమార్ ఓంకార్ యాదవ్ తో పాటు పోలీస్ సిబ్బందిని ఎసిపి గజ్జి కృష్ణ అభినందించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ హత్య నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి గజ్జి కృష్ణ హెచ్చరించారు.డాక్టర్ మహేందర్ దాడి కేసులో మరో ఇద్దరు నిందితుల అరెస్ట్కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ ను ఇటీవల దాడి చేసిన కేసులో గతంలో ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా గురువారం అదే దాడి కేసులో మరో ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. ఎసిపి గజ్జి కృష్ణ తెలిపిన వివరాల మేరకు పెద్దపల్లి విద్యానగర్ కు చెందిన కాశి పాక విజయ కాల్వ శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పందిల్ల సబ్ సెంటర్లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తుందని, విధుల్లో భాగంగా డాక్టర్ మహేందర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మెమో జారీ చేస్తానని చెప్పడంతో, కక్ష పెంచుకున్న విజయ ఈసాల తక్కల్లపల్లి కి చెందిన అన్నం కృష్ణ తోపాటు మరో ఆరుగురు వ్యక్తులు మహేందర్ విధులు ముగించుకొని వస్తుండగా మంగపేట శివారు బూరుగుపల్లి వద్ద మహేందర్ కారుకు అడ్డు తిరిగి దాడి చేయడంతో మహేందర్ కి తీవ్ర గాయాలు కాగా తేదీ ఇరవై రెండు గురువారం గంగారం ఎక్స్ రోడ్ వద్ద పక్క సమాచారంతో కాశి పాక విజయతో పాటు అన్నం కృష్ణను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎసిపి గజ్జి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐలు అశోక్ రెడ్డి,శ్రావణ్ కుమార్, ఓంకార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# పొరపాటు జరిగిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తాం...

## చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల మండలం లోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న రుణానికంటే రెండింతలు రుణం చూపించడంతో రైతులంతా సహకార సంఘం అధికారుల దగ్గరికి వచ్చి సమస్యను ఎలా తీర్చాలి ఇలా ఎందుకు జరిగిందని నిలదీస్తున్నారు దీనికి త్వరలోనే పరిష్కారం చేస్తామని లిస్టు ను అధికారులకు పంపించామని చెప్పిన కూడా రైతుల ఆవేదన పడుతూనే ఉన్నారు ఎందుకంటే ఇక కొన్ని రోజుల్లో స్థానిక సంస్థల నోటిఫికేషన్ పడడంతో ఎక్కడ ఎలక్షన్ కోడ్ వస్తుందో ఎక్కడ మా రుణమాఫీ కాదు అనే భయం రైతుల్లో పట్టుకుంది అందుకే దీన్ని త్వరగా పరిష్కరించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు వివరణ కోరగా

## ఈ సందర్భంగా చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వివరణ ఇస్తూ

పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మొత్తం 11907 ఖాతాదారులు ఉన్నారని అందులో 6503 మందికి మాఫీ జరిగిందని అందులో క్రాప్ లోను తీసుకున్న రైతులు 49 మంది రైతులకు డబుల్ అమౌంట్ రావడం జరిగిందని ఇది కేవలం కంప్యూటర్ టెక్నికల్ ప్రాబ్లం వల్లనే లోన్ అప్డేట్ చేస్తున్నారు సమయంలో కరెంటు పోవడం గాని నెట్టు రాకపోవడం గానీ జరిగితే అది అప్డేట్ అయిందో కాలేదో అని తెలుసుకోవడం కోసం మళ్లీ కొట్టడం వల్లనే ఇలాంటి సమస్యలు తలెత్తాయని దీనికి రైతులు అధైర్య పడవద్దని

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో గత కొన్ని రోజుల క్రితమే ప్రాథమిక సహకార సహకార సంఘం కమిషనర్ రఘునందన్ రావు తో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి సమస్యను విన్నవించడం జరిగిందని దానికి వారు సానుకూలంగా స్పందించి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని మాట ఇవ్వడం జరిగిందని వారి వెంట నేను ప్రేమ్ సాగర్ రెడ్డి కూడా వెళ్లడం జరిగిందని కంప్యూటర్ ఆపరేటర్ల దగ్గర టెక్నికల ప్రాబ్లం వల్ల లక్ష రూపాయలు ఉంటే రెండు లక్షలు 50 ఉంటే లక్ష రూపాయలు ఇలా ప్రతి రైతు తీసుకున్న రుణానికి డబ్బులు పడటం వల్ల ఈ సమస్య తలెత్తిందని అందులో కొంతమందికి సమస్య సరిదిద్దడం జరిగిందని తప్పకుండా వీరందరికీ కూడా త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడద్దని తప్పకుండా అందరికీ న్యాయం జరుగుతుందని ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి రైతులకు భరోసా కల్పించారు.

# మూడు సంవత్సరాల క్రితం క్రాప్ లోన్ తీసుకుంటే.....

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**




ఓదెల మండలంలోని పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతు రుణమాఫీ పై లంబడి తండాకు చెందిన లింగేష్ 29 / 07/ 2021 లో 1,40,000 క్రాప్ లోన్ తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందని సంబరంతో ఉన్న వ్యక్తి తీరా లిస్టులో రుణమాఫీ పేరు లేకపోవడం చూసి ఏం చేయాలో అర్థం కాక హుటా హుటిన సహకార సంఘం ఆఫీస్ కి వచ్చి తన స్టేట్మెంట్ ఇవ్వాలని కోరడంతో సహకార బ్యాంక్ అధికారులు లు స్టేట్మెంట్ తీసేయడంతో అది చూసిన రైతుకు ఒక్కసారిగా గుండె ఆగిపోయినంత పని అయిపోయింది బ్యాంకు స్టేట్మెంట్లో 16 /01/ 2024లో తీసుకున్నట్టు రావడంతో ఇది ఎట్లా అయిందని సహకార సంఘం అధికారులను నిలదీశారు ఈ సందర్భంగా లింగేష్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందరికీ మంచి చేయాలి రైతులందరిని ఆదుకోవాలని రైతు రుణమాఫీ పథకం పెడితే ఈ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు నిర్లక్ష్యం వల్ల మూడు సంవత్సరాల క్రితం తీసుకున్న లోను ఈ సంవత్సరం తీసుకున్నట్టు చూపించడంతో వీళ్ళ పనితనం పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థమవుతుందని వెంటనే దీనిపై అధికారులు చర్య తీసుకొని మాలాంటి నిరుపేదలకు మాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఈ ఇలాంటి అవకతవకలు నిర్వహించిన సహకార సంఘం అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇలా ఎందుకు జరిగిందని సహకార సంఘం సీఓను నిలదీయగా ఇది మా కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యం తోటి ఇలాంటి జరిగిందని అన్నాడని ఈ నేపథ్యంలో మళ్లీ సవరణ కోసం పై అధికారులకు పంపించిన లిస్టులో కూడా నా పేరు లేదు అని ఇప్పటికైనా సహకార సంఘం లో జరుగుతున్న మోసాలను ఏ రకంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలని అన్నారు ఇలాంటి మోసాల వల్ల ఎందరో రైతులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుదీనిపై సీఓను వివరణ అడగగా అది మా కంప్యూటర్ ఆపరేటర్ టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఇలా జరిగిందని తప్పకుండా పై అధికారులకు పంపించడం జరిగిందని త్వరలోనే లింగేష్ క్రాప్ లోన్ మాఫీ చెప్పించేందుకు మా సాయి శక్తులకు కృషి చేస్తామని సి ఓ అంజిరెడ్డి అన్నారు